# కరెంట్ కోతల కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- అభివృద్ధిని చూసి కారుకు ఓటేయాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- కాల్వశ్రీరాంపూర్ మండలంలో విస్తృత ప్రచారం
- వివిధ పార్టీల నుంచి గులాబీ పార్టీలో భారీగా చేరికలు



కాల్వశ్రీరాంపూర్: జాఫర్‌ఖాన్‌పేట లో మనోహర్‌రెడ్డి కి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

పెద్దపల్లి/సుల్తానాబాద్/ కాల్వశ్రీరాంపూర్ నవంబర్ 22: 'కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు..ఎరువుల కొరత ఉండేది..కర్ఫ్యూలు, కాటకాలు సంభవించేవి.' కానీ బీఆర్ఎస్ పాలన లో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నయ్..ప్రజలు ఆలోచించి కోతల కాంగ్రెస్ కావాలా? బీఆర్ఎస్ సంక్షేమ పాలన కావాలా? తేల్చుకోవాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, కదంబాపూర్, ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెలే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కాల్వశ్రీరాంపూర్ మండలం కాల్వశ్రీరాంపూర్, జాఫర్‌ఖాన్‌పేట, పెద్దరాత్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు మనోహర్‌రెడ్డి కి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. చేసేది లేదని, వాళ్ల మోస పూరిత మూటలను నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం గులాబీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కు ఓటేస్తే మొండి చెయ్యి చూపిస్తారని, అభివృద్ధి సంక్షేమం అందకుండా పోతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చపెట్టాలని వివరించారు. సీఎం కేసీఆర్ లేకపోతే కల్యాణలక్ష్మి, పింఛన్లు, రైతుబంధు, బీమా, మిషన్‌భగీరథ నీళ్లు వచ్చేవా అని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. జాఫర్‌ఖాన్‌పేటలో కాంగ్రెస్ వార్డు సభ్యురాలు మేడి రమ –శ్రీనివాస్ బీఆర్ఎస్ లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, సర్పంచులు ఆడెపు శ్రీదేవిరాజు, దొమ్మటి శ్రీనివాస్, ఉప సర్పంచులు అల్లంల మహేశ్, వడ్లూరి సాగర్, కర్ణాకర్‌రావు, ఎంపీటీసీ లు కొల్లూరి రమాదేవి రాజమల్లు, మాదాసి సువర్ణ రాంచంద్రం, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, ఆర్బీఎస్ మండల కన్వీనర్ నిదానపురం దేవయ్య, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, నాయకులు సారంగపాణి, ఆదె చంద్రయ్య, రావిశెట్టి సారయ్య, గొడుగు మల్లేశ్, కుంట శ్రీకాంత్, పులి సాగర్‌రెడ్డి, శ్రావణ్, నూనేటి కుమార్, కరుణాకర్, నరిగె కుమార్, దొమ్మటి రాజేశం,కొట్టె సంపత్, రాజు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో జోరుగా చేరికలు..**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు పొన్నాల మలేశ్, కదంబాపూర్‌కు చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోస్కుల మొండయ్య, పెద్ది సదయ్య, బుల్లి తిరుపతి, నిట్టూరి చారి, రాధారపు సతీశ్, ఇమామ్, నీరటి సురేశ్ చేరారు. ఇక్కడ ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ బాలాజీ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు, వైస్ ఎంపీపీ కోట స్వప్న రాంరెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ కాసర్ల అనంత రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు క్యాదాసి చంద్రమోగిలి, ఎంపీటీసీ పొన్నాల అనితా అంజయ్య, మాజీ సర్పంచ్ మాతంగి రాజయ్య, కనకం శంకర్, కదంబాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరటి సంపత్, లెంకల రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేశ్‌రెడ్డి , కర్రె గట్టయ్య, మ్యాకల అనిల్, నల్లవెల్లి రవీందర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

**ఎలిగేడు మండలం నుంచి...**

రాములపల్లికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్ కోమాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాసర్ల దేవేందర్‌రెడ్డి, పెడగంట భిక్షపతి, చినగంట కొమురయ్య, నాయకులు జిల్లెపు శివ, ఓజ్జ మల్లేష్, పెదగంట కొమురయ్య, బత్తుల గణేష్, ఓజ్జ సదయ్య, ఆసంపల్లి అజయ్, బూత్కూరి సంతోష్, ఆసంపల్లి నిఖిల్, గోలే లింగయ్య బీఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, చిలుముల లక్ష్మణ్, పలుమారి రాజ కొమురయ్య, బత్తుల సారయ్య, వార్డు మెంబర్లు తీట్ల విజయ్, తీట్ల రాజేందర్, గోలే సంపత్, బూత్కూరి అరవింద్, మండల మహేష్, తీట్ల రంజిత్, ఆసంపల్లి అంజయ్య, కాసర్ల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు..

**పెద్దపల్లి నుంచి..**

పెద్దపల్లి 35వ వార్డుకు చెందిన బీజేవైఎం పట్టణాధ్యక్షుడు ములుగూరి సాగర్, అనుచరులతో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, పెద్దపల్లి ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, సీనియర్ నాయకులు చింతలఫణి సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి ,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, భాగ్యనగర్ వెంకట్ సాయి అలాగే పెద్దపల్లిలోని 34వ వార్డుకి చెందిన నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అనుచరుడు రవితేజ మంగళవారం బీఎస్పీలో చేరగా, బుధవారం నల్ల మనోహర్‌రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరాడు.

**వాకర్స్‌తో కలిసి ప్రచారం..**

దాసరి మనోహర్‌రెడ్డి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అగం చేయవద్దనీ, మన ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సుల్తానాబాద్‌లో పూసాలరోడ్డు, నీరుకుళ్ల రోడ్డు, పాత సుద్దాల రోడ్డుతోపాటు పట్టణంలో దాదాపు 90 శాతం సీసీ రోడ్లను పూర్తి చేశామన్నారు. అలాగే సుల్తానాబాద్ పెద్ద చెరువును మిని ట్యాంక్ బండ్‌గా మార్చే బాధ్యతను తీసుకుంటామన్నారు. ఇంటిపన్ను విషయంలో కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలువాలని వాకర్స్‌ను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, నాయకులు మాజీ జడ్పీటీసీ అయిల రమేష్, ముత్యం రమేష్, బుర్ర శ్రీనివాస్, పారుపెల్లి గుణపతి, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, రెవెల్లి తిరుపతి, పసెడ్ల సంపత్, అనుమాల బాపురావు, కొడం అజయ్, పల్ల సురేష్, కొట రంగారెడ్డి, పురం రమణ, పెగడ పరుశరాములు, కాసర్ల మదుసూదన్‌రెడ్డి, బైరగోని ప్రభాకర్, బండి సంపత్ వాహిద్, రఫీక్ తదితరులు ఉన్నారు.



పెద్దపల్లి: గులాబీ కండువా కప్పుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, దాసరి మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కొప్పుల కూతురు నందిని

# అభివృద్ధిని చూసి కారుకు ఓటేయండి

- మంత్రి తనయ నందిని పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

ధర్మారం,నవంబర్22: సీఎం కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటేయాలని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనయ నందిని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ధర్మారం మండలం చామనపల్లి, కటికెనపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈశ్వర్ చేసిన మంచి పనులను గుర్తించి ఏడో సారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆమె కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో తన నాన్న ఈశ్వర్ చీఫ్‌విప్‌గా, సంక్షేమ మంత్రిగా పదవులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శంగా నిలిపారని అన్నారు. అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు దాసరి తిరుపతి,కారుపాకల రాజయ్య,ఎంపీటీసీ సూరమల్ల శ్రీనివాస్,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలమాకుల మహేందర్ రెడ్డి, మానుపాటి సాయిలు, చామనపల్లి ఉప సర్పంచ్ అనిత శ్రీనివాస్, నాయకులు గంగాధర గంగయ్య, పాలమాకుల ఉపేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వేల్పుల రమేశ్, కరుణాకర్ రెడ్డి, వేల్పుల నాగరాజు, నిట్టు రాజమల్లు, సుందరగిరి ఎల్లయ్య, పటాకుల బుచ్చిరాములు, గుజ్జేటి కనకలక్ష్మీ, ఆవుల సత్యం, జంగిలి రవి, తుమ్మ కనుకయ్య, కారుపాకల వెంకటేశ్, అనుపురం సతీష్,కల్లెపల్లి బాలరాజు, ఊట్ల ప్రశాంత్, జంగిలి కిషోర్, సామంతుల కిరణ్ పాల్గొన్నారు.

# గంగుల, వినోద్‌కుమార్ సతీమణుల ప్రచారం



ప్రచారం చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్ సతీమణి రజిత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి మాధవి, మేయర్ సునీల్‌రావు సతీమణి అపర్ణ

కార్పొరేషన్, నవంబర్ 22: నగరంలోని 33వ డివిజన్‌లో మంత్రి గంగుల కమలాకర్ సతీమణి రజిత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి మాధవి, మేయర్ సునీల్‌రావు సతీమణి అపర్ణ బుధవారం సాయంత్రం ఇంటింటా ప్రచారం చేశారు. డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కరీంనగర్ మరింత అభివృద్ధి సాధించాలంటే ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

రాంనగర్, నవంబర్ 22: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరుగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు స్వామి, కళ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్, నవంబర్22: మండలంలోని ఇద్లాపూర్ గ్రామానికి చెందిన బందారపు కుమార్(35) బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కుమార్ వ్యవసాయం చేసుకొని జీవించేవాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో మతిస్థిమితం లేక ఇంటి ఆవరణలో ఉన్న గుడిసెలో ఉరివేసుకొన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. కుమార్‌కు కూతురు ఆశ్విత, కుమారుడు అశ్రిత్ ఉన్నారు. భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# 'మాలలంతా బీఆర్ఎస్‌ను గెలిపించాలి'

కార్పొరేషన్, నవంబర్ 22: రాష్ట్రంలో దళితుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు మాలలంతా బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కనకరాజు కోరారు. బుధవారం స్థానిక మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల ఆర్థికాభివృద్ధి కోసం దళితబంధు వంటి గొప్ప పథకాన్ని కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తున్న బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్‌ను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. సంఘం నాయకుడు రాంచందర్ పాల్గొన్నారు.